# సింహాసనం

'జయుడ్'



బుచ్చిబాబు మంచివాడు... పైగా అమాయకుడు... అయితే తెల్లనివన్నీ పాలు అనుకునేంతటి అమాయకుడు మాత్రం కాదు.

'హీరో' వేసే మారువేషాలు కనుక్కోలేని 'సింగలాచార్య విలన్' అసలే కాదు .. అంటే జేమ్సు బాండా ?' అని ప్రశ్నిస్తే అదికూడ చిక్కే

అర్థం లేకుండా ఓ చిరుదరహాసం తనమీద ప్రయోగించిన అమ్మాయి అంతర్యం తెలుసుకోలేని అమాయకుడంతకంటె కాదు

అసలింతకీ బుచ్చిబాబు అమాయకుడని నేననటం లేదు సార్ ?

అతనితోపాటు బి ఏ చదివే విద్యార్థులంటారు

అతనికి విద్యాబోధన చేసే 'ఆర్ట్సుగ్రూప్' లెక్చరర్లంటారు

అతని అద్దెకుంటున్న యింటియజమానంటాడు.

అతని గది క్రిందభాగంలోవున్న బామ్మంటుంది.

ఆ వీధిలోని వాళ్ళంటారు .. ఇంకాపోతే

'విజయవిలాస్' బయటున్న 'పర్మనెంట్ బిచ్చగాళ్ళు' అంటారు..

అయితే...

కరెన్సీనోట్ల రెపరెపలు చూసి విద్యార్థులు...

క్లాసులో అల్లరి చేయడు కాబట్టి లెక్చరర్లు...

ప్రతినెలా మొదటి తారీఖునే అద్దెకిస్తాడని యింటి యజమాని .

బుద్ధిమంతుడని బామ్మ...

వినయంగా ప్రవర్తిస్తాడని ఆ వీధిలోనివాళ్ళు .

ప్రతిదినం 'టిఫిన్' చేసి బయటికొస్తూనే తలా బొడుపైసలు యిస్తాడని బిచ్చగాళ్ళు'. అతను మంచివాడనీ - అమాయకుడనీ అనొచ్చు కానీ...

అతన్ని అమాయకుడనటానికి నాకే మొచ్చింది. వినడానికి మిరేంపటింది ఓ ఖచ్చితమైన సంఘటన కొంత కండ్లారా కన్నాక, మరికొంత చెవులారా విన్నాక నమ్మక తప్పింది కాదు. మీరూ నమ్ముతారనే నమ్మకం నాకుంది.

◆ ◆ ◆

బుచ్చిబాబు ప్రతిరోజూ ఉదయం ఏడు - ఏడున్నర మధ్య లేస్తాడు. ఖచ్చితమైన సమయం నాకు తెలీదు. నాకేమిటి ? అసలు బుచ్చిబాబుకే తెలీదు

నిదుర లేస్తూనే ఎదురుగా అందమైన 'ఫెం' వేసివున్న నిలువుటద్దంలో తన సింగల్‌స్ప్రింగ్ బెడ్ను దానిపై ఎలాసంగా శయనించి నేదతీర్చుకుంటున్న తన విశ్వరూపాన్ని ఓసారి తనవితీరా ఓ అయిదునిమిషాలపాటు చూసుకొని, ఆ తరువాత తనకాళ్ళను మంచంక్రింద విశ్రాంతి తీసుకొంటున్న "బాటా శాండిల్స్"లో దూర్చుతాడు ..

కాల్గేట్ బ్రష్షు దానికి టూత్‌పేస్ట్ వేసుకొని 'బాత్‌రూమ్' (అటాచ్‌డ్ సెపరేట్) వైపుకు దారి తీస్తాడు .

కాలకృత్యాలతర్వాత గడ్డంగీసుక మానివుంటే దాన్ని లాలించి 'పియర్' ట్రాన్స్‌పరెంట్ సబ్బుతో స్నానంచేసి 'అరవింద్' టర్కిష్ టవల్‌తో ఒళ్ళు తుడుచుకొని బిల్‌క్రీమ్ తలకు రాసుకొని. లేని రంగుల్ని సృష్టించుకొని. 'పాండ్స్' స్నో ముఖానికి పూసుకొని. ఆపైన 'రెమీపౌడర్' కాస్త అద్ది తన టాయిలెట్' పూర్తిచేసుకుంటాడు ... అతను ఉపయోగించే సెంటు పేరు నాకు తెలిదు. కాని అతనుండే ప్రదేశమంతా 'దాని' వాసనతోనిండిపోతుందనీ, అసలు అతన్ని పట్టుకోవాలంటే, ఆ వాసన వచ్చేవైపుగా ప్రయాణం చెయ్యాలనీ అనుభవజ్ఞులంటారు...

చేతికందిన ఓ రెండు తేలికైన, ఖరీదైన పుస్తకాలను చేతిలో బంధించి మేడమెట్లు దిగుతాడు దిండువాలోని ఓ పచ్చ నోటు జేబులో కుక్కుకొని...

అన్నట్లు అసలు విషయం మరిచాను.

"ఈ దినం ఏ 'డ్రస్' వేసుకొందాం ?' అని ఆలోచిస్తూ బుచ్చిబాబు ఓ అరగంట గడుపుతాడట.

నేరుగా విజయా విలాస్‌పై దండయాత్ర. ఓ రెండ్రూపాయల 'టిఫిన్' దట్టంగా పట్టించి, వంది మాగధులు, నగరంలోని విశేషాలు వివరిస్తుండగా కాలేజీ దారి పట్టాడు

బుచ్చిబాబు అందంగా వుంటాడు. అతనందంగా లేకపోయినా అతను వేసుకొన్న 'టెరికాట్' షర్టు జేబులోంచి కాంతిని అతని మొఖంపైకి 'ఫోకస్' చేసే కరెన్సీ నోట్లవల్లగానీ, రేయాన్ పాంట్ 'బాక్ పాకెట్'లోవుండె బరువైన పర్సు ప్రభావం వల్లకాని అతనందరికీ అందంగా కన్పిస్తాడు... ముఖ్యంగా స్నేహితులకు...

అమ్మాయిలు సయితం అతన్ని అభిమానంగా చూస్తారు . కారణం అబ్బాయిల నాకర్షించిన అయస్కాంతమే


ఇంతాచేసి ... బుచ్చిబాబుకు చదువు మాత్రం ఒంట పట్టడం లేదు...అదే బుచ్చిబాబు గాధ ... అందుకే వాళ్ళ నాన్నగారి బాధ.

* *

ఓ రోజు...కాలేజీలో.. బుచ్చిబాబు క్లాసులో.

అది 'ఇంగ్లీష్ డ్రామా' క్లాసు. ముందు వరుసలోని 'జడలు' సీరియస్‌గా పాఠం వింటున్నాయి. వారు మరి పాఠం వింటున్నారో లేక అవివాహితుడైన 'లెక్చరర్' అందాన్ని(చూపులతో) కొరుక్కు-

# మొగల్ వాస్తుకళ



ఫోటో: ఎ. వి. వి. నరసింగరావు.

తింటున్నారో ఊహ కందని విషయం.

వెనుక బెంచీలోని 'బుచ్చిబాబు' సీరియస్‌గా చదివేస్తున్నాడు 'చదివేవా-చంపేస్తా' అన్న అపరాధ పరిశోధక నవలా రాజాన్ని.

అతని చుట్టప్రక్కల వాళ్ళు, అంతకు క్రితం రోజు రిలీజైన సినిమా మంచి చెడ్డల గురించి దీర్ఘంగా (మెల్లగానే లెండి) చర్చించుకుంటున్నారు. మరి కొందరు 'సున్నాలాట' ఆటలో నిమగ్నులయ్యారు. మరి కొందరు 'కుంభకర్ణుని వరించిన అవిద్రాదేవత మనల్నెందుకు వరించదు' అనుకొని కాబోలు ఆ దేవిని ఉపాసిస్తున్నారు. ఆ ఉపాసనలోని తన్మయతలో అరమోడ్పు కన్నులతో తమ నాయకుడ్ని ఆ కలల్లో చూసుకుంటున్నారు...

ఇదంతా గమనించి కూడ ఆ లెక్చరర్ నీరు కారి పోలేదు పాఠం వింటున్న (ట్లు నటిస్తున్న) ఇద్దరు ముగ్గురు విద్యార్థులను చూసి మనసులో ఆనందించాడు. పొంగిపోతున్న ఉత్సాహాన్ని ఉత్తర కుమారుని పట్టుకున్న అర్జునుడిలా లాక్కువచ్చి ద్విగుణీకృత ఉత్సాహంతో 'ఆంటోని అండ్ క్లియోపాట్రా' ని 'ఆంటోనే ని (తన పదునైన మాటలతో) చంపేయసాగాడు

బెల్ మ్రోగింది.. ఆంటోని చచ్చిపోయాడు

అందుకోసమే ఎదురు చూస్తున్న విద్యార్థులు తమ తలలపై ఉంచిన ఓ పది కేజీల బరువు దించినట్లుగా ఫీలయి "అమ్మయ్య" అని నిట్టూర్చారు...

"ఇంటర్వెల్ కాబట్టి అమ్మాయిలు "వెయిటింగ్ రూమ్" వైపు బయలుదేరారు అబ్బాయిలు కూడ 'డిటో' కాని కాలేజి ప్రక్కనే వున్న కాకా హోటలుకు ప్లస్ ఆ పక్కనేవున్న కిళ్ళీ షాపుకు.

బుచ్చిబాబుకూడ బయలుదేరాడు... ఓ ముగ్గురు స్నేహితులు వెంటరాగా...

కాఫీ ఫలహారాదులు సేవించిన తర్వాత.

'తరువాత 'పిరియడు' ఎవర్రోయ్' వక్కపొడి నములుతూ అడిగాడు బుచ్చిబాబు.

"పోలీస్' పాలిటిక్స్ లెక్చరర్‌కు వాళ్ళు పెట్టుకున్న ముద్దుపేరది

'పుచ్చు ప్రశ్నలన్నీ వేస్తాడె చచ్చు వెధవ" ఎలాగబ్బా!" అంటూ ఆలోచనలో పడ్డాడు బుచ్చిబాబు.

'ఆ ...అంతగా అయితే చూసుకుంటాం. పదగురూ!" ఓ చిన్నసైజు రౌడీ దారి తీయటంతో మూక కదిలింది కాకా హోటల్ని ఖాళీచేసి

ఇది అంతే పై సంఘటన. కాలేజీలో బుచ్చిబాబు ప్రవర్తనను చూపే మచ్చుతునక మాత్రమే ఇంకా అతని తత్త్వం పూర్తిగా అర్థం కావాలంటే ఈ క్రింది సంఘటనను కూడ మనం చెప్పుకోవచ్చు అసలు కథంతా ఆ సంఘటనతోనే ముడి పడివుంది కూడ

* * *

ఓ రోజు ఆరోజే దసరా శెలవుల అనంతరం

[మిగతా 63 వ పేజీలో]